VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

★ 4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

"కృష్ణమాచారి ఇంకా ముందే రాజీనామా ఇచ్చివుండవలసింది"

—లోక్‌సభలో కృపలానీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

శ్రీ కృష్ణమాచారి తన సంబ్రభవతికి చాలా పర్యాప్తకు ముందే రాజీనామా యిచ్చివుండే వలసిందని ఆచార్య కృపలానీ నేడు లోక్‌సభలో అన్నారు. టి. టి. కె. తన రాజీనామాను ఇంతవరకుండే ఇచ్చివుండవలసిందనినాడా ఆయన అన్నారు.

విశాలాంధ్ర

సంపుటి 6 * విజయవాడ గురువారం ఫాల్గుణం 1-1879 [ఫిబ్రవరి 20-1958] * సంచిక 320

"బంతకుముందే రాజీనామా యివ్వనందువల్ల టి. టి. కె. ను నించించ సమంజసంకాదు"

—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

చాలా పర్యాప్తకు ముందే కృష్ణమాచారి రాజీనామా యివ్వనందువల్ల ఆయనను నించించ సమంజసంకాదని తాను అభిప్రాయ పడుతున్నట్లు ఆచార్య రంగా లోక్‌సభలో అన్నారు.

ముంద్రా పేర్లనుకొంటామని ముందుగా బిర్లా కుటి.టి.కె.హామీ

సోధానీ ఇంట్లో స్పెషల్ బ్రాంచి పోలీసులకు దొరికిన పత్రాలవల్ల బయల్పడిన రహస్యం

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో నెహ్రూ వెల్లడి

('విశాలాంధ్ర' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ముంద్రా కంపెనీల షేర్లను జీవితభీమా కార్పొరేషన్ ఖరీదు చేయటానికి వారంరోజులుముందుగానే ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి ముంద్రా షేర్లను కార్పొరేషన్ ఖరీదు చేస్తోందని పెట్టుబడిదారులలో ప్రముఖుడైన శ్రీ బిర్లాకు మాట యిచ్చినట్లు యిప్పుడు వెల్లడైంది.

ఈ విషయాన్ని శ్రీ హరిదాస్ ముంద్రా ఢిల్లీలోని తన వాణిజ్య ప్రతినిధియైన సోధానీకి వ్రాసిన లేఖలో పేర్కొన్నాడనీ, సోధానీ యింటిపై ఇటీవల పోలీసులు దాడి చేసినప్పుడు ఆ లేఖ పట్టుబడిందనీ, మొన్న ఆది వారంనాడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధానినెహ్రూ ఈవిషయం తెలియజేశారనీ విశ్వసనీయవర్గాలు వాపు పేర్కొంటున్నారు. అయితే ఈ లేఖ సంగతిని అతిరహస్యంగా వుంచాలని కూడా శ్రీ నెహ్రూ హెచ్చరించారట.

ఈ లేఖ లోక్‌సభలో శ్రీకృష్ణమాచారి చేసిన ప్రకటనలో పేర్కొన్న విషయాలన్నీ పూర్తిగా సత్యవిదూరాలని ఈ లేఖవల్ల స్పష్టం అవుతుంది.

శ్రీ కృష్ణమాచారి తనప్రకటనలో ముంద్రాషేర్లకొనుగోలుకు ప్రిఫరెన్స్ మాత్రమే పూర్తిగాబాధ్యుడనీ, తాను ఏ పాపం ఎరుగ ననీ, ప్రియమైన రంగంలోని ఒక వర్గం వారు సాగించిన దుష్ప్రచారానికి తాను బలిపైతోయినట్లు చెప్పుకొనటం ఇక్కడ రాజకీయవర్గాలకు చాలా విచిత్రంగావుంది.

టి. టి. కె. ప్రకటనపై సభ్యుల వ్యాఖ్యానాలు

శ్రీ కృష్ణమాచారి ప్రకటన పైన మెంటు సభ్యులలో చాలా ఆశ్చర్యం నెలకొన్నది.

ఒక పార్లమెంటు సభ్యుడు టి. టి. కె. ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ "నిండామునిగిన వ్యక్తికి చలేమిటి? అన్న విధంగా టి. టి. కె. ప్రవర్తిస్తున్నారు" అని పేర్కొన్నారు.

కాంగ్రెసు సభ్యులలో ప్రముఖులు ఒకరు టి. టి. కె. ప్రకటనపై ఇలా వ్యాఖ్యానించారు.

"సమగ్రమైన దర్యాప్తు జరిపించటం ఇప్పుడు మరీ అవసరం. సాక్ష్యాలపై ఆధారపడే తన నివేదికను తయారు చేసినట్లు నిరూపించుకొనేందుకు న్యాయమూర్తి చాగ్లాకు అవకాశ మివ్వాలి."

కమ్యూనిస్టుల సవరణలు

చాగ్లా నివేదికను లోక్‌సభ పరిశీలించాలని కోరుతూ ప్రధాని ప్రవేశపెట్టే నివేదికకు కమ్యూనిస్టుసభ్యులు నాలుగు సవరణలు ప్రతిపాదించబోతున్నారు. ఆ సవరణలివి:

(1) చాగ్లా నివేదికను ప్రభుత్వం ఆమోదించాలి. (2) ఈ దర్యాప్తును ఇంకాకొనసాగించటానికిపార్లమెంటు సభ్యులలో ఒక కమిటీని నియమించాలి. (3) పబ్లిక్‌రంగంలో కాగ్వా కేమ్లా ఆర్థికవ్యవహారాలను ఎప్పటికప్పుడు తనిఖీచేసేందుకు పార్లమెంటు సభ్యులలో కూడిన శాశ్వతి సంఘాన్ని నీర్వాటు చేయాలి. (4) ప్రిపబేల్, శ్రీ కాపుర్, శ్రీ వైద్య నాథన్‌లను తెక్షణం బ్లాక్‌లిస్ట్ చేయాలి.

శ్రీ కృష్ణమాచారి ప్రకటనను విన్నాలన్న కుతూహలం కొద్దీ ఈవేళ లోక్‌సభ గ్యాలరీలన్నీ ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయాయి.

రాజ్యసభ సభ్యులు చాలామంది లోక్‌సభ ప్రేక్షకుల గ్యాలరీలలో కూర్చున్నారు.

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ డాంగే, ప్రొ. హీరేన్ ముఖర్జీ, నాయకులు శ్రీకృపలానీ, శ్రీ అశోక్ మెహతా, కేంద్ర మంత్రులందరూ ఈ వేళ లోక్‌సభసమావేశానికి హాజరయ్యారు.

కాంగ్రెసుపార్టీసమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

చాగ్లాకమిషన్ నివేదికను ముంద్రా వ్యవహారంపై దర్యాప్తు జరిపించటానికి ముందే కొంతమంది పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగించటానికి ప్రయత్నించారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ రోజు ఢిల్లీలో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ ముంద్రా వ్యవహారంపై ప్రభుత్వం ఎలా వ్యవహరించిందో వివరించారు.

ముంద్రా కంపెనీలు సభ్యులు ఫిరోజ్ గాంధీ, ఆర్థిక వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ఆడిటర్ జనరల్ శ్రీ ఎ.కె. చందా, విదేశాంగ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. పెళ్ళి, ఇంకా ఆయన మిత్రులూ వున్నారు.

ముంద్రా నివేదిక

చాగ్లా కమిషన్ దర్యాప్తే నేర్పుతున్న గుణపాఠంపై లోక్‌సభలో శ్రీ డాంగే హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

ప్రస్తుత ప్రభుత్వం గుత్త పెట్టుబడిదారుల లాభంకోసం వినియోగపడుతున్నదని చాగ్లా కమిషన్ దర్యాప్తే స్పష్టంగా తెలియజేస్తున్నదని, ఇప్పుడు ఒక్క ముంద్రా మాత్రమే పట్టుబడ్డాడనీ, ఇంకా అనేకమంది ముంద్రాలున్నారని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే అన్నారు.

చాగ్లా కమిషన్ నివేదికపై చర్చ ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ మాట్లాడిన తరువాత కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యస్. ఎ. డాంగే ప్రసంగించారు.

ఆర్థిక సుప్రతిష్ఠశాఖ ప్రధాన కార్యదర్శిని రాష్ట్రపతి తన ప్రత్యేక అధికారాలను వినియోగించి, ఎలాంటి కారణాలు చెప్పకుండా బర్తరఫు చేయాలని శ్రీ డాంగే విజ్ఞప్తిచేశారు.

చాగ్లా కమిషన్ దర్యాప్తు వలన పునం నేర్చుకోవలసిన గుణపాఠం ప్రభుత్వ రంగాన్ని రద్దుచేయడం కాదని, దానిని మరింత విస్తరింప జేయవలసి వుంటుందనే విషయం గ్రహించవలసిన శ్రీ డాంగే స్పష్టం చేశారు. అంతేకాదు; పున ప్రభుత్వం ఏనిచేసే విధానాన్ని, పున ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తిగా ప్రక్షాళనం చేయవలసిన అవసరాన్ని గుర్తించకుండా చాగ్లాదర్యాప్తు పునఃపు గుణపాఠం నేర్చుతుందని ఆయన అన్నారు.

బ్యాంకులను, గుత్తవ్యాపారసంస్థలను జాతీయం చేయాలని శ్రీ డాంగే కోరారు. పరిశ్రమలు, ఇతర సంస్థలూ ప్రభుత్వరంగంలో వున్నప్పుడే వాటిని గురించిపార్లమెంటులో చర్చించడానికి న్యాయమౌతుందే దర్యాప్తే రిపించడానికే వీలు కలుగుతుందని ఆయన వివరించారు.

ముంద్రా వాటాలను జీవితభీమా కార్పొరేషన్ కొన్న విషయంలో యింకా వివరాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నించవలసివున్నదని ఆయన అన్నారు.

ముంద్రా కంపెనీలలో ఒక్కటైన జీవన్ కంపెనీని పెంటసేమాతీయం చేయాలని శ్రీ డాంగే సూచించారు. ఆ కంపెనీ వాటాలనే కాకుండా జీవితభీమా కార్పొరేషన్ కొన్నది.

ఆజాద్ అస్వస్థత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

కేంద్ర విద్యామంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు నేడుదయం అకస్మాత్తుగా జబ్బు చేసింది.

ప్రధాని నెహ్రూ ఆయన యింటికి వెళ్ళి చూసివచ్చారు.

ఢిల్లీనుండి 12 ఆఫీసులు తరలింపు

లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

12 ప్రభుత్వ కార్యాలయాలను ఢిల్లీనుండి తరలించడానికి ఉద్దేశించామని, గృహ, సరఫరాశాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీ రాధారమణ ప్రశ్నకు జవాబు చెపుతూ ఈ కార్యాలయాల తరలింపు మూడు నాలుగు మాసాల్లో జరుగుతుందన్నారు.

'ఒక్క ముంద్రాయే దొరికాడు ఇంకా అనేక 'ముంద్రాలు'న్నారు'

సూడాన్‌లో ఈజిప్టు సేనలుప్రవేశించలేదు

—సూడాన్ ప్రధానికి నాజర్ లేఖ

న్యూయార్క్, ఫిబ్రవరి 18

ఉత్తర సూడాన్‌పై ఈజిప్టు సేనలు దండయాత్ర ప్రారంభించినట్లు పత్రికలు ప్రకటించిన వార్తలు నిజంకానని స్వయంగా ఖండిస్తూ అధ్యక్షులు నాజర్ సూడాన్ ప్రధాని అబ్దుల్లా ఖలీల్‌కి జాబురాశారనీ, ఈ ఖండనను సూడాన్ ప్రభుత్వం స్వీకరించిందనీ ఇక్కడ ఈజిప్టు ప్రతినిధి అబ్దుల్ హసన్ విలేఖరులకు తెలిపారు.

"ఉత్తర సూడాన్‌లో 22 వ అక్షాంశరేఖకూ, ఎర్ర సముద్రానికీ సుభ్యవున్న ప్రదేశంలో మామూలు గానే జరుగుతున్న ఈజిప్టు పోలీసులకు, వస్తు అరుబ్బు రిపబ్లిక్ విమయనై 21 కతేదీని జరగనున్న జనవాక్యి సేకరణకు సన్నాహాల సందర్భంలో మామూలుగా తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకోవలసిందిగా ఉత్తరువులు వెళ్ళాయి.

"నాజర్ తన సేనలతో దండయాత్ర ప్రారంభించారని పత్రికలు ప్రచారం ప్రారంభించాయి. వాస్తవ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉన్నదనేది విమయాన్ని సూడాన్ విదేశాంగ మంత్రి ప్రస్తుతం క్రైరోలో ఉన్నప్పుడే చ్పష్టం నిరూపిస్తారని", అని హసన్ వివరించారు.

సూడాన్ ప్రధాని ఖలీల్‌కి నాజర్ వ్రాసిన లేఖ సారాంశాన్ని బరాసలోని ఈజిప్టు ప్రతినిధివర్గానికి క్రైరో నుండి పంపిన ద్వారా తెలియజేశారు. ఈ సారాంశాన్ని హసన్ పత్రికా విలేఖరులకు ఇచ్చి వివరించారు.

నాజర్ లేఖలోని ఈ తరువిమయాలు చెప్పారు:

"మా సేనలు సూడాన్‌పై దాడి ప్రారంభించాయని" అనే వార్తలు పత్రికలలో మీరు చదివేవుంటారు. ఇలాంటి వార్తలు సూడాన్ ఉమ్మడిస్వాతంత్ర్యానికి భంగకరమని, ఇలాంటి వార్తలు ప్రచురించడం ఎంతమాత్రం తగదని మీరు గ్రహిస్తారని నమ్ముతున్నాను. ఈ వార్తలు అబద్ధాలు.

ఈజిప్టు, సూడాన్ ప్రభుత్వాలు చిరకాలంగా ఉన్న స్నేహసంబంధాలు సర్వం పణంగా పెట్టి ఈజిప్టు సేనలు సూడాన్‌లో ప్రవేశించాయనడం పూర్తిగా అసత్యం. ఈ వార్తలు ప్రచురించిన పత్రికల ప్రచారం నాకు తెలియదు.

ఇటువంటి ప్రచారానికి పూనుకోవడం ఎంతో ప్రమాదకరం. ఈ సమస్యలన్నీ మీరు మీ ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించుకోవాలని నేను కోరుతున్నాను. పరిశ్రమలు, ఇతర సంస్థలూ ప్రభుత్వరంగంలో వున్నప్పుడే వాటిని గురించిపార్లమెంటులో చర్చించడానికి న్యాయమౌతుందే దర్యాప్తే రిపించడానికే వీలు కలుగుతుందని ఆయన వివరించారు.

ముంద్రా వాటాలను జీవితభీమా కార్పొరేషన్ కొన్న విషయంలో యింకా వివరాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నించవలసివున్నదని ఆయన అన్నారు.

ముంద్రా కంపెనీలలో ఒక్కటైన జీవన్ కంపెనీని పెంటసేమాతీయం చేయాలని శ్రీ డాంగే సూచించారు. ఆ కంపెనీ వాటాలనే కాకుండా జీవితభీమా కార్పొరేషన్ కొన్నది.

సాంబమూర్తిగారికి ఆంధ్రశాసనసభ శ్రద్ధాంజలి

హైదరాబాద్, ఫిబ్రవరి 18

నేడు ఆంధ్ర శాసన సభవారు బుఱలను సాంబమూర్తిగారికి శ్రద్ధాంజలి సమర్పించారు. మూడుపొల్ల తర్వాత తిరిగి నెమ్ము శాసనసభ సమావేశమైంది. సాంబమూర్తిగారి గుణగణాలను ప్రస్తుతించిన తర్వాత సభ్యులు కూసంగా లేచినిలబడి తమ సంతాపాన్ని వెల్లడించారు.

ముంద్రావాటాలకొనుగోలుకి కారకులైన అధికారులపై తగిన చర్యలు తీసుకొంటాం

చాగ్లా నివేదికపై లోక్‌సభలో చర్చ ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

ముంద్రా కంపెనీల వాటాలను జీవితభీమా కార్పొరేషన్ కొనడానికి కారకులైన అధికారులందరిపైనా చాగ్లా కమిషన్ నివేదికను ఆధారంచేసుకొని తగిన చర్యలు తీసుకోబడతాయని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

చాగ్లా కమిషన్‌నివేదికపై ప్రధాని నెహ్రూ లోక్‌సభలో చర్చను ప్రారంభిస్తూ ఈ విషయాన్ని తెలిపారు.

ముంద్రాకు సంబంధించిన ఆరు కంపెనీలలోని వాటాల కొనుగోలు సాధారణ వ్యాపారసూత్రాలకు అనుగుణంగాజరగలేదనికూడా ప్రభుత్వం విశ్వసించడం లేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ దృక్పథానికి విరుద్ధంగా ఎగుమతి చేయాలన్నవారు అతి సాధ్యంకాదని ఆయన అన్నారు.

అవసరమైన వ్యాఖ్యలన్నీ హెచ్చుగానే ఏమీలేదని తిమ్మారెడ్డిగారు చెప్పారు. 1956లో ధరలు బాగా పడిపోయాయనీ, ఆ తర్వాత సహజంగా ధరలు పెరిగిపోవడమేకాక అవి బాగా పెరిగిపోయినట్లు స్వాభావికంగా అంగీకరించవలసి వస్తున్నదని తిమ్మారెడ్డిగారు చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కాసిరెడ్డి నారాయణ ఈ ప్రశ్నకు మంత్రి తిమ్మారెడ్డిగారు జవాబిస్తూ ధరలు పెరిగినట్లు కారణాలిలా వివరించారు. ఇటీవల వర్షపాతం ఎక్కువలు పడ్డాయి. రవాణా సౌకర్యాలు దెబ్బతిన్నాయి. ఎగుమతులు పెరిగాయి. ముఖ్యంగా ఎగుమతులు ఎక్కువ అవ్వడంతోపాటు ఇతరత్రా కూడా ఇటీవల ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయిందని, అదికూడా ధరలు పెరగడానికి కారణమైందని వివరించారు.

ఈ దృక్పథంతో ఎగుమతి చేయడానికి అనుమతి యివ్వడం వల్ల ధరలు పెరగడానికి అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

ఆహారమండలంరద్దు లేదా ఎగుమతులకు అనుమతి

ఏదోఒకటి చేయాలని కేంద్రానికి ఆంధ్రప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు శాసనసభలో శ్రీ తిమ్మారెడ్డివెల్లడి

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, ఫిబ్రవరి 18

దక్షిణాది ఆహార మండలాన్ని రద్దయినా చేయండి లేదా ఆంధ్రనుంచి మండలం వెలుపలగల ప్రాంతాలకు బియ్యం ఎగుమతి చేయడానికి అనుమతి అయినా ఇవ్వండి అని ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు ఆహారమంత్రి తిమ్మారెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాలలో వెల్లడించారు.

ఈ దృక్పథంతో సమగ్రమైన నిర్ణయాలకు రావడానికి అవసరమైన యదార్థ విషయాలన్నీ బయటకు ఇంకారాలేదని శ్రీ నెహ్రూ తెలిపారు.

ఇంకా దీని విషయమై అవసరపు సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు.

(మిగతా 2వ పేజీలో)

ప్రత్యేకవిమానంపైమద్రాసుకు కృష్ణమాచారి పయనం

విమానాశ్రయంపద్వ ప్రధాని నెహ్రూ తదితర కేంద్ర మంత్రుల వీడ్కోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

మాజీ ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడుదయం భారత ప్రధానిగా దళానికి చెందిన ఒక ప్రత్యేక విమానంలో మద్రాసుపై బయలుదేరి వెళ్ళారు.

విమానాశ్రయంవద్ద ఆయనకు ప్రధానమంత్రి, ఇతర మంత్రులు, కొంతమంది పార్లమెంటు సభ్యులు, భారతప్రభుత్వ వీడ్కోలు ఆధికారుల వీడ్కోలు లభించాయి.

శ్రీ కృష్ణమాచారి విమానాశ్రయానికి రావడానికిముందు ఆయన్ను ఉపరాష్ట్రపతి, మంత్రులూ, సీనియర్ అధికారులూ వున్నారు. [illegible] మాచారి ఇద్దరికీ ఎంతటపై నైనా మాట్లాడి, వారిసంక్షేమం పునుద్ఘోషించారు.

[illegible] విమానాశ్రయంలో వీడుపాలకు ఒకరోజు ముందు [illegible] ప్రధాని మంత్రులూ [illegible] గాంధీ భవన్‌లో ఏర్పాటు చేశారు.

విమానాశ్రయంలో వీడ్కోలు సమావేశానికి [illegible] శ్రీ మొరార్జీదేశాయి, బహదూర్ శాస్త్రి, అజిత్ ప్రసాద్ జైన్, కృష్ణమోహన్, ఎస్. కె. పాటిల్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి, ఆడిటర్ జనరల్ శ్రీ ఎ.కె. చందా, విదేశాంగ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. పెళ్ళి, ఇంకా ఆయన మిత్రులూ వున్నారు.

మున్షీ హయాంలో లొసుగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

చాగ్లాకమిషన్ నివేదికలోని [illegible] ఎస్. సదాశివ తెలిపిన వాంగ్మూలం ప్రకారం ఎస్. ఎస్. మున్షి కేంద్ర ఆహార సంస్థలో పనిచేసినప్పుడు, ఆయన ప్రైవేటు సెక్రటరీకు కొంతమంది వ్యక్తులు [illegible] ఆయన ఆ వ్యక్తులకు [illegible] ఆయన వారిపట్ల [illegible] ప్రభుత్వం తనిఖీ చేసినప్పుడు [illegible] ఆ వ్యక్తులు [illegible] ఆయన [illegible] ప్రభుత్వం [illegible] ఆయన [illegible] ఆయన [illegible] ఆయన

హేవిళంబి నామ సంవత్సర
చాంద్రమాన ఫాల్గుణమాసం
శుద్ధ విదియ 1–47
పూర్వాభాద్ర 3–37

విశాలాంధ్ర

గురువారం 20–2–58
ఫాల్గుణం 1–1879

....రుచిమరిగిన పెద్దపులి"

"నరమాంసాన్ని రుచిమరిగిన పెద్దపులి ఎల్లప్పుడూ మానవులను వేటాడటానికే చూస్తుంది. దాని ఆకలికి తోలి బలియైన నేను, ప్రభుత్వ ఆర్థిక విధానాలను కొనసాగించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించడం తప్పనిసరవుతుందని కూడా దాని పరమార్థమని యం కొనవచ్చు.

అంటే ప్రభుత్వ ఆర్థిక విధానాలను తిరోగమనమార్గం పట్టించాలనీ, ప్రభుత్వరంగంలో నిర్మించతలపెట్టిన కీలకపరిశ్రమలను గుత్తపెట్టుబడిదారులకు ధారాదత్తంచేయాలనీ వాదించే స్వప్రయోజనపరులను ప్రజాస్వామ్యవాదులంతా ఒకకంట కనిపెట్టివుండవలసిందే. భారతదేశం సోమలింగంపల్లి పురోగమించనలసిందేనని, పెట్టుబడిదారుల కూఎంలోకి దిగబడిపోరాదు.

కాని ప్రభుత్వరంగాన్ని నిర్మించే బలమైన నిర్ణయానికి— నరమాంసం తినమరిగిన పెద్దపులికి— బలియైనట్లుగా మాజీ ఆర్థికమంత్రి చేస్తున్న కల్లబొల్లి బెదరులను మాత్రం విశ్వసించలేము. ఏమంటే ఈ కుంభకోణంలో స్వప్రయోజనం సాధించుకున్న హరిదాస్ ముంద్రాకూడా గుత్తపెట్టుబడుదారే కదా! ఇతడికి బిర్లాముఖా పెట్టుబడిదారులే గాక, బ్రిటిష్ బ్యాంకుల మద్దతు కూడ వుందని తెలుస్తోంది. అంతచేత ప్రభుత్వరంగంలోని జీవితభీమాకార్పొరేషన్ నిధులను గుత్తపెట్టుబడిదారులు తోడుతున్నారని హెచ్చరించుతూ యిలా అన్నారు:

"ఈ సభ్యునే ఉదహరించబడిన ప్రభుత్వ రంగానికి – ఈ బిడ్డకు – మలిసం అంటుకున్నదనే ధైర్యంతోనే నేను కానను. బిడ్డను నీచేతో కడగండి; అన్నివిధాల శుభ్రపరచండి. ఐతే ఒక హెచ్చరిక మాత్రం చేస్తాను; ఈ గడబిడ్డతో ముసికి నీటితోపాటు బిడ్డనుకూడా పారవేయకండి."

ప్రభుత్వరంగంలోనే కీలక పరిశ్రమలను నిర్మించడానికి, తద్వారా ఆసక్తి జేసి పారిశ్రామిక అభివృద్ధిని త్వరగానే సాధించడానికి భారాన్ని భుజానికి ఎత్తుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీ బి. సి. కృష్ణారావు సిద్ధంగా వున్నారని ఆయన ప్రకటనలు తెలుపుతున్నాయి. ఈ ప్రకటనలు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తమ బాధ్యతనుండి తప్పించుకోజూచుట.

సాంప్రదాయాన్ని బట్టి గాక, పూలు ఆధారంపై చాగ్లా కమిషన్ తీర్పునిచ్చిందన్న మాజీ ఆర్థికమంత్రి వాదన ఎవరినీ సంతృప్తిపరచదు. కోటీ ఇరవై లక్షల ప్రజాబాధసంపర్వినియోగమయిందనీ, తాను బాధ్యత వహించుతున్న ఆర్థిక శాఖ పొరపాటు అంటుకు కారణమనీ అంగీకరించగల నిజాయితీ, వినయం మాజీ ఆర్థికమంత్రికి లేకపోయింది. అంతచేతనే పార్లమెంటులో ఆయన ప్రకటన కేవలం స్వరమర్థనగానూ, వేలంగానూ వుండి, ఎవరినీ నమ్మించలేకపోయింది.

ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి యస్. కూర్మారావుగారి భార్య శ్రీమతి కనకమ్మ గారు 17 వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

హింసను, బ్యాంకులను, కీలక పరిశ్రమలను జాతీయం చేసి ప్రభుత్వరంగాన్ని మరింత బలపరచాలని మాత్రమే ప్రజలు నిరీక్షించుకోవుతున్నారు.

వాళ్ళకు కొందరు స్వార్థపరులు, హింసామార్గులు – ఎక్స్‌ప్రెస్ వగైరా గుత్త వ్యాపార పత్రికలు, గుత్తపెట్టుబడిదారుల ప్రతినిధులైన ఎ.డి. శ్రాఫ్, కె. ఎం. మున్షీలాంటి వారు ముంద్రా కుంభకోణాన్ని అవకాశంగా తీసుకొని జీవితభీమా కంపెనీలను జాతీయం చేయడమే తప్పనివారించుతున్న మాట వాస్తవం. జీవితభీమా కార్పొరేషన్ను బ్రద్దలుకొట్టి చిన్న కంపెనీలుగా చేసి వేయమని 'హిందూ పత్రిక' సలహా కూడా యిచ్చింది. తర్వాతి వాటిని పెట్టుబడిదారులకు దఖలు చేయడం తప్పనిసరవుతుందని కూడా దాని పరమార్థమయం కావచ్చు.

అంటుచేత ప్రభుత్వ ఆర్థిక విధానాలను తిరోగమనమార్గం పట్టించాలనీ, ప్రభుత్వరంగంలో నిర్మించతలపెట్టిన కీలకపరిశ్రమలను గుత్తపెట్టుబడిదారులకు ధారాదత్తంచేయాలని వాదించే స్వప్రయోజనపరులను ప్రజాస్వామ్యవాదులంతా ఒకకంట కనిపెట్టివుండవలసిందే. భారతదేశం సోమలింగంపల్లి పురోగమించనలసిందేనని, పెట్టుబడిదారుల కూఎంలోకి దిగబడిపోరాదు.

కాని ప్రభుత్వరంగాన్ని నిర్మించే బలమైన నిర్ణయానికి— నరమాంసం తినమరిగిన పెద్దపులికి— బలియైనట్లుగా మాజీ ఆర్థికమంత్రి చేస్తున్న కల్లబొల్లి బెదరులను మాత్రం విశ్వసించలేము. ఏమంటే ఈ కుంభకోణంలో స్వప్రయోజనం సాధించుకున్న హరిదాస్ ముంద్రాకూడా గుత్తపెట్టుబడుదారే కదా! ఇతడికి బిర్లాముఖా పెట్టుబడిదారులే గాక, బ్రిటిష్ బ్యాంకుల మద్దతు కూడ వుందని తెలుస్తోంది. అంతచేత ప్రభుత్వరంగంలోని జీవితభీమాకార్పొరేషన్ నిధులను గుత్తపెట్టుబడిదారులు తోడుతున్నారని హెచ్చరించుతూ యిలా అన్నారు:

"ఈ సభ్యునే ఉదహరించబడిన ప్రభుత్వ రంగానికి – ఈ బిడ్డకు – మలిసం అంటుకున్నదనే ధైర్యంతోనే నేను కానను. బిడ్డను నీచేతో కడగండి; అన్నివిధాల శుభ్రపరచండి. ఐతే ఒక హెచ్చరిక మాత్రం చేస్తాను; ఈ గడబిడ్డతో ముసికి నీటితోపాటు బిడ్డనుకూడా పారవేయకండి."

ప్రభుత్వరంగంలోనే కీలక పరిశ్రమలను నిర్మించడానికి, తద్వారా ఆసక్తి జేసి పారిశ్రామిక అభివృద్ధిని త్వరగానే సాధించడానికి భారాన్ని భుజానికి ఎత్తుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీ బి. సి. కృష్ణారావు సిద్ధంగా వున్నారని ఆయన ప్రకటనలు తెలుపుతున్నాయి. ఈ ప్రకటనలు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తమ బాధ్యతనుండి తప్పించుకోజూచుట.

సాంప్రదాయాన్ని బట్టి గాక, పూలు ఆధారంపై చాగ్లా కమిషన్ తీర్పునిచ్చిందన్న మాజీ ఆర్థికమంత్రి వాదన ఎవరినీ సంతృప్తిపరచదు. కోటీ ఇరవై లక్షల ప్రజాబాధసంపర్వినియోగమయిందనీ, తాను బాధ్యత వహించుతున్న ఆర్థిక శాఖ పొరపాటు అంటుకు కారణమనీ అంగీకరించగల నిజాయితీ, వినయం మాజీ ఆర్థికమంత్రికి లేకపోయింది. అంతచేతనే పార్లమెంటులో ఆయన ప్రకటన కేవలం స్వరమర్థనగానూ, వేలంగానూ వుండి, ఎవరినీ నమ్మించలేకపోయింది.

ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి యస్. కూర్మారావుగారి భార్య శ్రీమతి కనకమ్మ గారు 17 వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

ట్యునీషియా గ్రామ ప్రజలపై ఫ్రెంచి వైమానికుల దాడి

జలియన్‌వాలాబాగ్ దురంతంతో పోల్చుతూ లోక్‌సభలో నెహ్రూ ఖండన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 18

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చకు ప్రధాని నెహ్రూ నేడు సమాధానం చెపుతూ, ట్యునీషియా గ్రామంపై ఫ్రెంచివారు బాంబులువేసి ధ్వంసంచేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఫ్రెంచివారి చర్యను జలియన్ వాలాబాగ్‌లో బ్రిటిష్‌వారు జరిపిన చర్యతో పోల్చారు.

ఈజిప్ట్, సిరియాల సమైక్యతను గురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావించి అందుకు తన హృదయాన్ని చెబుతున్నారు. ఇరాక్, జోర్డాన్ ప్రజలు కూడా ఏకం కావాలనుకోవడం అందుకుకూడా ఇండియా సంతోషించుతున్నారు.

శిఖరాగ్ర సమావేశాన్ని ఆహ్వానిస్తూ ప్రతిపాదనను భారతదేశం పూర్తిగానూ బలపరచుతున్నారు. పుష్కల యూరప్‌లో అణ్వస్త్రసహిత సుండలాన్ని ఏర్పాటుచేయాలన్న పోలెండ్ ప్రతిపాదనకూడా ఆయన తన సమోదాన్ని తెలిపారు.

శిఖరాగ్ర సమావేశానికి ముందు ఇష్టాగోష్టి సంప్రతింపులూ పర్యటనలూ వుండటం అవసరమనే అభిప్రాయాన్ని శ్రీ నెహ్రూ వెలిబుచ్చారు.

ప్రజాభిప్రాయం అంతర్జాతీయ వివాదాలను గురించి, విదేశీ మారకంలో నిలకోత గురించి ఒక నివేదికను బహుశా మార్చిలో సభవారికి సమర్పించనున్నని శ్రీ నెహ్రూ వాగ్దానం చేశారు. ఒక యేడాది క్రింటిటింపు ఇప్పుడు పరిస్థితి కొంతవరకు ఆశాజనకంగా వున్నదన్నారు. అయితే భవిష్యత్తును గురించి తానేమీ చెప్పడం సాధ్యం కాదన్నారు. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం ప్రణాళికలకు ఏమాత్రం లోటురాకుండా అవసరాలు పరిపూరిస్తామన్నారు.

ఆహారం విషయంలో స్వయం సమృద్ధి సాధించడం ముఖ్య లక్ష్యమని శ్రీ నెహ్రూ చెప్పారు. స్వయంసమృద్ధి సాధించడానికి ఎంతో కొంత ఎదురుతుంటడం తప్పదని కూడా అన్నారు.

రాజ్యాంగ సవరణ గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి, పార్లమెంటరీ కమిటీ ఈనాడే ప్రస్తుతం పరిశీలించుతున్నదనీ, స్వల్పంగానే సభవారితో లసి అది సమీపిస్తోందనీ చెప్పారు. ఈ సంవత్సరం లద్దాఖ్‌లో ఎన్నికలు జరుగుతాయని కూడా ఆయన తెలిపారు.

దేశంలోని ఆహారపరిస్థితి మిక్కిలి మైనప్పటికీ ప్రభుత్వం నిశ్చింతగా వుండటం లేదని, ధరలు పెరుగుతున్నాయని వ్యవసాయ మంత్రి శ్రీ కృష్ణారెడ్డి అన్నారు.

ఆహారధాన్యాల ధరలు పెరుగుతున్నాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యభావంతో వ్యవహరించుతున్నదని ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శను శ్రీ నెహ్రూ నిరాకరించారు.

వ్యవసాయ ఉత్పత్తులు అంటు రుణాలకు కొరవడిన డబ్బులో కొచ్చి కొరతను పరిహరించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ నెహ్రూ తెలియజేయడంలేదని వ్యవసాయ సభ్యుడు శ్రీ నౌషీర్ భరూచా చేసిన విమర్శకు శ్రీ నెహ్రూ ఖండనమిచ్చారు. ముఖ్యమైన ఉత్పత్తులు సభవారి తెలియజేయడం తాము చేయలేదన్నారు. విదేశాలలో సంప్రతింపులు కొనసాగుతున్నాయనీ, ఎంత డబ్బు విదేశాలనుండి వస్తుందో ఇప్పుడే చెప్పడం కష్టమనీ అన్నారు. ఆ సంప్రతింపులు ఫలప్రదమవుతాయని ఆశిస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

ఆ తరువాత ధాన్యోత్పత్తి ప్రసంగానికి కృతజ్ఞతను వెలిబుచ్చుతూ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించారు.

తమిళ కమ్యూనిస్టు పత్రిక 'జనశక్తి' ముద్రాసులో భవన నిర్మాణానికి శ్రీ గోపాలన్ శంకుస్థాపన

ముద్రాసు, ఫిబ్రవరి 18

తమిళనాడ్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "జనశక్తి"కోసం నిర్మించుతున్న భవనానికి నేడొక్కడ కమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ శంకుస్థాపన చేశారు.

ఈ భవనాన్ని మూడంతస్తులుగా నిర్మిస్తున్నారు.

ఈ భవన నిర్మాణానికి అభ్యుదయవాములంతా విరివిగా విరాళాలు యిచ్చి సహాయపడవలసిందిగా శ్రీ గోపాలన్ విజ్ఞప్తి చేశారు.

కోపూరు తాలూకాలో కలరా తగ్గుముఖం

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి 19

నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతంలో ఇటీవల వ్యాపించిన కలరావ్యాధి ప్రజాసేవకులు, ఆఫీసర్లు చేసిన కృషిఫలితంగా ప్రస్తుతం అదుపులోకి వచ్చింది.

మొత్తం 50 మందికి కలరాసోకగా ఎనిమిదిమంది చనిపోయారు. వీళ్ళలో 7 గురు ఆస్పత్రిలో చేర్చకముందే చనిపోయారు. ఆస్పత్రిలో చేర్చిన వారిలో, ముగ్గురు మాత్రమే మరణించారు.

జిల్లా ఆరోగ్యశాఖాధికార్లు, చిన్న ఉద్యోగులు, పెద్ద ఉద్యోగులు అందరినుకూడా కలరా నివారణకు ఉత్సాహపరులంగా కృషి చేశారు.

పానికి ప్రజా సేవకులు, పంచాయితీ బోర్డు సభ్యులు, కలరా బారినుండి తప్పించుకున్నవారు ఎంతో సహాయపడ్డారు. కొన్నిచోట్ల కృషిఫలితంగా ప్రస్తుతం ప్రాంతమంతటా కలరా అదుపులోకి వచ్చింది.

(ప్రత్యేక విలేఖరి)

ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంతవరకు ఎన్ని ట్రాక్టర్లు ఉత్పత్తి అయ్యాయో, ఎన్ని అమ్మకమయ్యాయో వివరాలు ప్రభుత్వం నిర్ణయించలేదు.

ఉపాధ్యాయుల ఉపవాస దీక్ష విరమణ

కలకత్తా, ఫిబ్రవరి 18

కలకత్తాలో ముగ్గురు మంది మైనార్టీలు ఉపాధ్యాయులు గత తొమ్మిదిరోజులుగా సాగిస్తున్న ఉపవాస దీక్షను నేడు విరమించుకున్నారు. రిక్రూటు జిల్లాల్లో పీఠిలో పాఠశాలలో నిరశనవ్రతం పూనిన పురోహిత్ సైతం ఉపాధ్యాయులుకూడా ఈవేళ విరమించుకున్నారు. అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులకూ, ముఖ్యమంత్రి బి. సి. రాయ్‌కి ఈవేళ ఉపాధ్యాయులు సాగిస్తున్న సంప్రతింపుల ఫలితమే ఈ దీక్షా విరమణ.

పశ్చిమ బంగాల్ ప్రభుత్వం ప్రాథమ్య పరీక్షను కొత్తగా తెచ్చిపెట్టవలచివందుకు నిరసనగా మొన్న పనివేళనుండి ఈ ఉపవాసవ్రతం సాగుతూ వచ్చింది.

అఫ్గన్ రాజు తాజ్‌మహల్ సందర్శన

ఆగ్రా, ఫిబ్రవరి 18

భారత ప్రభుత్వ అతిథిగా ప్రస్తుతం సందర్శనంలో పర్యటిస్తున్న ఆఫ్గనిస్థాన్ రాజు జహీర్ షా నేడు తాజ్ మహల్‌ను దర్శించారు. ఆగ్రా కోటను, నూర్జహాన్ తండ్రి సమాధినీ, అక్బర్ చక్రవర్తి సమాధినీకూడా ఆయన దర్శించారు.

తాజ్ మహల్, భారత దేశంలోని తదితర అద్భుత భవనాల వాస్తు విశేషాలు తనలో చాల ఆసక్తిని రేకెత్తించాయనీ, ఈ వాస్తు శిల్పం బహుశాతన స్వదేశమైన ఆస్టనిస్తాన్‌లోనిదేఅనీ, అయితే అదిభారతదేశంలో అద్భుతసృష్టియని అందుకున్నదని ఆయన అన్నారు. ఆస్టనిస్తాన్‌లో ఇప్పటికీ ఇలాంటి భవనాలున్నాయన్నారు. వాటి నిర్మాణంలో ఉపనేగించిన సాంకేతిక పేరన్నారు.

తిరుగుబాటు దారులపై వెంటనే కఠిన చర్య

తీసుకోవాలని ఇండొనేషియా కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

జకార్తా, ఫిబ్రవరి 18

పోటీ ప్రభుత్వాన్ని ఏర్పరిచామని ప్రకటించుకున్న మధ్య సుమత్రా తిరుగుబాటుదారులపై గట్టి చర్య తీసుకోవాలని ఇండొనేషియా కమ్యూనిస్టుపార్టీ నేడొక ప్రకటన చేసింది.

తిరుగుబాటుదారులు సాగిస్తున్న విద్రోహ చర్యలు దేశానికి అనర్థదాయకంగా ఉన్నవని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి డి. యన్. ఐదిట్ ఈ ప్రకటనలో హెచ్చరించారు.

"కేంద్ర ప్రభుత్వం తటపటాయించడంగాని, తాత్సారం చేయడంగాని, ఫిర్యాదుల అంతిమ్యత్యానికి, ప్రజల బాధలు పెచ్చుపెరగడానికి దారితీయగలవు.

"తక్షణం, ట్రబ్లిదెర్య తీసుకోవడం వల్లకూడా ప్రజలు కొంత త్యాగానికి పూనుకోవలసి వస్తుంది. అయితే, చివరకు అణగారిపోయేది తిరుగుబాటుదారులే అవుతారని" ఆయన తన ప్రకటనలో స్పష్టంచేశారు.

తిరుగుబాటు దారుల ప్రభుత్వం చట్టబద్ధమైనదని మాస్యుమో పార్టీకూడా వేడికోళ్ళ ప్రకటన చేసింది. అయితే ప్రస్తుతి కేంద్ర సంప్రతింపులనికూడా ఈ సంప్రతింపులు కమ్యూనిస్టు పటుకుబడికింద ఉన్నదని ఈ పార్టీ ఆరోపణ.

అధ్యక్షుడు సోకార్నోకీ, పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకియైన మాజీ ఉపాధ్యక్షుడు హట్టాకీ స్వల్ప తేడాతో ఏకమై "బలప్రయోగం" లేకుండా సమస్యలు పరిష్కరించాలని ఈ పార్టీ తన ప్రకటనలో పేర్కొన్నది.

మధ్య సుమత్రాలో రేపులపై ప్రభుత్వ చర్య

మధ్య సుమత్రాలోని సొకా

ఉత్తర కొరియానుండి చైనాదళాల నిష్క్రమణ

1958 సంవత్సరాంతానికిజరుగుతుందని చైనా, కొరియాల సంయుక్త ప్రకటన

హాంకాంగ్, ఫిబ్రవరి 19

ఈ సంవత్సరాంతంలోగా ఉత్తరకొరియాలోని చైనా సైనికదళాలన్నీ పూర్తిగా వైదొలగుతాయని ప్యాంగ్యాంగ్ (ఉత్తరకొరియా రాజధాని) లో నేడొక సంయుక్త ప్రకటన వెలువడింది.

ప్రధాని శ్రీ ఎన్ లై నాయకత్వాన ఇటీవల ఉత్తరకొరియా వెళ్ళిన చైనా ప్రభుత్వ ప్రతినిధివర్గానికీ, ప్రధాని మార్షల్ కిమ్ ఇల్ సుంగ్ నాయకత్వాన ఉత్తరకొరియా ప్రభుత్వ ప్రతినిధివర్గానికీ మధ్య జరిగిన సంప్రతింపుల అనంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ఈ సంయుక్త ప్రకటనను నవ చైనా వార్తా సంస్థ నేడు ప్రచురించింది.

ఉత్తర కొరియానుండి చైనా వలంటీయ దళాల ఉపసంహరణ దశలవారీగా జరుగుతుందని ఈ ప్రకటనలో వివరించారు.

ఉభయ ప్రతినిధివర్గాల మధ్య చర్చకు వచ్చిన అన్ని అంశాలపైనీ పూర్తి యే కీభావం కుదిరిందని ఈ ప్రకటనలో తెలిపారు.

ప్రపంచ శాంతి, కొరియాసమస్య శాంతియుత పరిష్కారం, ఇరుదేశాలకు సమస్యలు చర్చకు వచ్చాయన్నారు.

తూర్పు ఆసియాలోనూ, ప్రపంచం మొత్తంమీదా శాంతిరక్షణకు ప్రధాన మైన అంతర్జాతీయసమస్యలన్నిటిపైన విషయం లోనూ ఇప్పటిలాగానే ఇక ముందుకూడా పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు తమ దృఢనిశ్చయాన్ని ఉభయ పక్షాలవారూ ఈ ప్రకటనలో నొక్కి చెప్పారు.

"సామ్రాజ్యవాద దిక్కులకు కన్ను సోకలిస్టు శక్తులభజే ఇప్పుడు సైచేయిగాఉంది. యుద్ధోన్మత్తశక్తుల కన్నా శాంతికాముక శక్తులజే ఇప్పుడు బలాధిక్యత. దీనితో అంతర్జాతీయ రంగంలో ఇప్పుడొక కొత్త పరిస్థితి ఏర్పడింది. శాంతి, ప్రజాస్వామ్యం, సోషలిజంలకు సాధించేందుకు ఈ కొత్త పరిస్థితి ఎంతైనా అనుకూలంగా ఉంది" అని ఈ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజీతర్వాయి)

"జీవితభీమా కార్పొరేషన్ పెట్టుబడుల వ్యవహారం గత మూడు మాసాల కాలంలో మాలో కొంత మందికి ఎంతో బాధను కలిగించింది. అయితే ఈ బాధలో కొంత వినే పంతకూడా పొందామని చెప్పవచ్చు. కాని ఈ అనుభవాన్ని గడించడానికి ఎంతో నష్టపడవలసి వచ్చింది. సుప్రసిద్ధుడూ, అత్యంత పరిశుద్ధుడూ అయిన ఆర్థికమంత్రి సేవను కోల్పోవలసివచ్చింది. ఆయన అవసరంయరింత వున్నప్పుడే ఇది జరిగింది.'

చాగ్లా కమిషన్ దర్యాప్తు జరిగిన సందర్భంలో ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధంలేని కొందరు వ్యక్తుల పేర్లకూడా ఊహించరాని బజిగానామని ప్రధానమంత్రి అన్నారు. అలాంటి వారిలో రిజర్వ్ బ్యాంకు గవర్నర్ బకరని ఆయన పేర్కొన్నారని ఇలా అన్నారు:

"ఇలా వారిపేర్లు ఊహించబడటం వారికీ, వారిప్రమేయం నిరూపిస్తున్న వారికీ కొంతహాని కలుగుతుంది. ఈ కొనుగోలు వ్యవహారంతో రిజర్వ్‌బ్యాంకు ఏమాత్రమూ సంబంధంలేదు. ఎంతో నిజాయితీ, శక్తిసామర్థ్యాలుగలిగి, బాధ్యతల పదవులను నిర్వహించుతున్న ఇలాంటి వ్యక్తులను గురించి చెప్పిన విమర్శలకు నే నెంతగానో విచారపడుతున్నాను."

జాలియం చేయబడిన సంస్థల నిర్వహణ

జాతీయం చేయబడిన సంస్థలనిర్వహణను వ్యాపారసంబంధమైన అనుభవం గలవారికి అప్పగించాలనే మాటను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి ఇలా అన్నారు:

అటువంటి బాధ్యతలను పదవులను నిర్వహించడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు, నిజాయితీగల వ్యాపార రస్తులు,ఇరవైఅనధికారులాలభ్యమైతే వారికి నేను స్వాగతం ఇస్తాను. అయితే ఈ సందర్భంలో ఒక విషయాన్ని మనమందరం గుర్తుంచుకోవలసి వుంది. అదేమంటే; జాతీయం చేయబడిన సంస్థల నిర్వహణకు బాధ్యత వహించే వ్యక్తులు సరిహద్దులను జాతీయంచేయడం, వాటిపైన ప్రభుత్వం అజమాయిషీ వుండాలనే ప్రభుత్వ విధానాలను మొత్తం మీద అంగీకరించేవారైవుండాలి. ఈ విధానాలకు వ్యతిరేకంగా వుండేవారు అలాంటి బాధ్యతలను నిర్వహించడానికి పనికిరారు.

ప్రభుత్వ యాజమాన్యం క్రింద వుండే స్వతంత్ర సంస్థలు పనిచేసే విధానంపైనే చాగ్లా కమిషన్ చేసిన సూచనలను గురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావించి ఇలా అన్నారు:

ఆ సూచనలను గురించి జాగ్రత్తగా పరిశీలించవలసిందే. కమిషన్ సూచించిన మార్గాలను గురించి తప్పకుండా మేము అత్యంత జాగ్రత్తగా పరిశీలించుతాము. ప్రభుత్వ యాజమాన్యానగల సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి వుండవలసిందేనని మేమంగీకరిస్తాం. అయితే దానికి కొన్ని పరిమితులు వుండాలి.

మంత్రి బాధ్యత

చాగ్లా కమిషన్ చెప్పినట్లు జరిగిన దానికి మంత్రివర్గం బాధ్యత వహించడమే విషయాన్ని మొత్తంమీద ప్రభుత్వం అంగీకరిస్తున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు. అయితే తనక్రింద పనిచేసే ఆఫీసర్ల చర్యలన్నింటికీ ఎల్లప్పుడూ మంత్రే బాధ్యత వహించాలని చెప్పడము విషయాన్ని సాధ్యమయ్యేదిగా కాదు.

భీమా కార్పొరేషన్ గురించేగాక ప్రభుత్వరంగాలప్రాముఖ్యతనుగ్గించే ప్రయత్నాలను శ్రీ నెహ్రూ నిరసించారు. ఈ సందర్భంలో ప్రభుత్వం అనుసరించుతున్న విధానాలు పూర్తిగాసరియైనవేనే విషయంలో తమకు ఎలాంటి సందేహం లేదని నెహ్రూ స్పష్టంచేశారు.

కృష్ణమాచారి గారి నామాను అంగీకరిస్తూ ఆయనకు తాను వ్రాసిన లేఖలో కమిషన్ అధ్యక్షుడైన శ్రీ చాగ్లాను విమర్శించినవిధానం న్యాయం కాదన్నారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించే సందర్భంలో అనుసరించిన దృక్పథం సరిగాలేదని మాత్రమే తాను అన్నానన్నారు.

ట్యునీషియా ఫిర్యాదుపై భద్రతా సమితి చర్చ

న్యూయార్క్, ఫిబ్రవరి 18

ట్యునీషియాపై ఫ్రెంచి దురాక్రమణకృత్యములంచి ట్యునీషియా ఫిర్యాదును, ఆల్జీరియా జాతీయ వాములకు ట్యునీషియా సాయం చేస్తున్నవంటూ ఫ్రెంచి ఫిర్యాదుల రెండింటినీ ఎజెండాలో చేర్చుకోవానికి భద్రతాసమితి నేడు అంగీకరించింది. ఈ సమితికి ఈనెలకు అధ్యక్షుడు సోవియట్ ప్రతినిధి ఆర్కాడి సోబోలెవ్.

ఎజెండా ఆమోదం పొందగానే సోబోలెవ్ ట్యునీషియా రాయబారి మాంగ్లిమ్‌ని ఆహ్వానించాడు.

శ్రీ సాంబమూర్తి మృతికి మద్రాసులో సానుభూతి

మద్రాసు, ఫిబ్రవరి 18

శ్రీ బులుసు సాంబమూర్తిగారి స్మృతికి సంతాపం తెలియచ్చుతూ 'ఆర్యా' కార్యాలయం (131 తిరువత్తియూర్ హైరోడ్, పాతవాకలి పేట, మద్రాసు)లో శ్రీ చిలువూరి మాధవకృష్ణమూర్తి అధ్యక్షతన సభ జరిగింది. ఛాంబర్ సూక్ష్మధర్మవాములు సాంబమూర్తిగారి సేవకు జోహారులు అర్పిస్తూ ప్రశంసించారు.

భారత కొక్కో ఆట ఫెడరేషన్ అధ్యక్షుడుగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 18

భారత కొక్కో ఫెడరేషన్ అధ్యక్షుడుగా రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఎన్నికైనారు.

ఫెడరేషన్ గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నది. ఈ సంఘం కార్యనిర్వాహక సమావేశం ఈ నెల 7 వ తేదీ రాత్రి 7-30 గంటలకు కటక్ బారాబాటి స్టేడియంలో జరిగింది. దానికి ఆంధ్ర సంఘం కార్యదర్శి హాజరైనారు. ఆ సమావేశంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష పదవికి శ్రీ గోపాలరెడ్డిగారి పేరును ఆంధ్ర ప్రతినిధి శ్రీ సూర్యనారాయణగారు ప్రతిపాదించగా మైసూరు, మద్రాసు ప్రతినిధులు బలపరిచారు. అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

శ్రీయం.హనుమంతరావు కార్యక్రమంలో మార్పు

విజయవాడ, ఫిబ్రవరి 19

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోటూరి హనుమంతరావుగారి పర్యటన కార్యక్రమంలో కొద్ది మార్పు చేయబడింది. నేటి 'విశాలాంధ్ర' సంచికలో ప్రకటించినట్లు బాపట్లలో తాలూకాలో ఈ నెల 25, 26 తేదీలలోగాక, ఈ నెల 28 వ తేదీన, మార్చి 1 వ తేదీన పర్యటిస్తారు.

పరిశోధనలో డిగ్రీల ప్రదానం

వాల్తేరు, ఫిబ్రవరి 17

వివిధ విషయాలలో పరిశోధన జరిపినందుకుగాను ఈ దిగువ అభ్యర్థులకు ఉన్నత డిగ్రీలు ఇవ్వాలని ఆంధ్ర యూనివర్సిటీవారు నిర్ణయించారు.

శ్రీ ఆర్. నారాయణమూర్తి (ఎం. ఎస్. సి.–ప్రథమశ్రేణి), శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం (ఎం.ఎస్. సి.–ప్రథమశ్రేణి), శ్రీ పి. హెచ్. ఉమాపతిశ్వరరావు (ఎం. కాం. ఆనర్స్); శ్రీ టి. పున్నయ్యంద్రశాస్త్రి (డి. ఎస్. సి.).

రాజ్యసభ ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 18

రాజ్యసభకు జరిగే ఎన్నికలకు ఫిబ్రవరి 27 నామినేషన్లకు ఆఖరి తేదీగా నిర్ణయించారు. మార్చి 1 వ తేదీన స్క్రూటినీ, 4 వ తేదీన ఉపసంహరణలు, 24 తేదీన పోలింగ్, 31 నాటికి పూర్తి పోలింగ్ శాసనసభలో ఆరోజున ఉదయం 9 నుంచి 1 గంటవరకు, శుక్లాన్నం 2 నుంచి 5 గంటలవరకు జరుగుతుంది. శాసనసభ కార్యదర్శి విడుదల చేసిన "బలప్రయోగం" లేకుండా ఎన్నికలు జరపాలని ఈ పార్టీ తన ప్రకటనలో పేర్కొన్నది.

తిరుగుబాటు దారులపై వెంటనే కఠిన చర్య

తీసుకోవాలని ఇండొనేషియా కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

జకార్తా, ఫిబ్రవరి 18

పోటీ ప్రభుత్వాన్ని ఏర్పరిచామని ప్రకటించుకున్న మధ్య సుమత్రా తిరుగుబాటుదారులపై గట్టి చర్య తీసుకోవాలని ఇండొనేషియా కమ్యూనిస్టుపార్టీ నేడొక ప్రకటన చేసింది.

తిరుగుబాటుదారులు సాగిస్తున్న విద్రోహ చర్యలు దేశానికి అనర్థదాయకంగా ఉన్నవని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి డి. యన్. ఐదిట్ ఈ ప్రకటనలో హెచ్చరించారు.

"కేంద్ర ప్రభుత్వం తటపటాయించడంగాని, తాత్సారం చేయడంగాని, ఫిర్యాదుల అంతిమ్యత్యానికి, ప్రజల బాధలు పెచ్చుపెరగడానికి దారితీయగలవు.

"తక్షణం, ట్రబ్లిదెర్య తీసుకోవడం వల్లకూడా ప్రజలు కొంత త్యాగానికి పూనుకోవలసి వస్తుంది. అయితే, చివరకు అణగారిపోయేది తిరుగుబాటుదారులే అవుతారని" ఆయన తన ప్రకటనలో స్పష్టంచేశారు.

తిరుగుబాటు దారుల ప్రభుత్వం చట్టబద్ధమైనదని మాస్యుమో పార్టీకూడా వేడికోళ్ళ ప్రకటన చేసింది. అయితే ప్రస్తుతి కేంద్ర సంప్రతింపులనికూడా ఈ సంప్రతింపులు కమ్యూనిస్టు పటుకుబడికింద ఉన్నవని

హోసూరులో కమ్యూనిస్టుపార్టీ

ప్రథమంగా స్థాపన

హోసూరు, ఫిబ్రవరి 18

సేలంజిల్లా హోసూరుతాలూకాలో ప్రథమంగా కమ్యూనిస్టుపార్టీ నిర్మించడం జరిగింది. పార్టీలో కొత్తగా చేరిన సభ్యులు ఈనెల 9 వ తేదీన సభ్యత్వం స్వీకరించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించాను. డెంకణీకోట, దేవరపల్లి మండలం, అగ్రహారం, ఫళ్ళి, సెద్దయాళ్ దుగిని, చిన్నతపల్లి, బల్లూరు, హోసూరు నగరం మొదలైన ప్రాంతాలనుండి సభ్యులు హాజరైనారు. శ్రీ పి. తాయప్పగారు సమావేశానికి అధ్యక్షతవహించారు.

సేలంజిల్లా కమిటీ సభ్యుడు శ్రీ ఎ. మునిస్వామిగారు భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టుపూర్వోత్తరాలను, కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు.

సేలం జిల్లా హోసూరు, కృష్ణగిరి తాలూకాలలో తెలుగు ప్రజలు సుమారు రెండులక్షలకు పైగా వున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలువున్నప్పటికి తెలుగు బ్రాయింగ్ పొందిన ఉపాధ్యాయులు లేక విద్య చెనకబడివున్నది. మద్రాసులో ఈ సంవత్సరం బోధనాభ్యాసనకు పాఠశాలల ఒక స్పెషల్ క్లాసు తెరవబడింది. ఎనిమిదవ తరగతినుండి ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివిన విద్యార్థులు బోధనాభ్యాసం చేయడానికి ఈ పాఠశాల అందుబాటులో లేదు. కావున తెలుగు ప్రజలు ఎక్కువగావున్న హోసూరు తాలూకాలో ఒక పాఠశాల తెరవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కోయంబత్తూరు, సేలం, నీలగిరి జిల్లాల డైళ్ళలోని రాజకీయ బైదీలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

హోసూరు తాలూకా వేరికె, బొగలూరు ఫిర్కాలలో ఈ సంవత్సరం పంటలులేవు. కావున భూమిశిస్తు రిమిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పసుపులేటి శ్రీనివాసులుగారు పైతీర్మానాలను ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు.

మత్స్యపారిశ్రామికులకు అన్యాయం

విజయవాడ, ఫిబ్రవరి 16

నెల్లూరుజిల్లా మత్స్యపారిశ్రామిక సంఘం కార్యదర్శి శ్రీ గూడ్లూరు ఆది శేషయ్య ఈ విధంగా తెలుపుతున్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలున్న గ్రామాలలో చెరువులను ఆ పారిశ్రామికులకే యివ్వాలనీ, వేలంచేయరాదనీ ప్రభుత్వ ఉత్తర్వులు ఉంది. కాని నెల్లూరు జిల్లాలోని కొన్ని తాలూకాలలో ఈ ఉత్తర్వులను ఉల్లంఘించి సొసైటీలున్నగ్రామాలలోనే చెరువులను బహిరంగంగా వేలంచేయడానికి ప్రయత్నించారు. మత్స్య పారిశ్రామికులు తమ హక్కులను కాపాడుకోటానికి ప్రయత్నిస్తే పంచాయితీ బోర్డులు రు 1900/- లకు యిస్తానన్నచెరువును, బల్స్యపారిశ్రామికసంఘానికి రు 2 వేలకు యిస్తానన్నారు. వీనినిబట్టి సహకారసంఘాలపట్ల ప్రభుత్వోద్యోగులు ఎట్టి పిధానం అవలంబిస్తున్నారో తేటతెల్లమౌతూంది. నెల్లూరు తాలూకాలలోని వేలటూరుపాలెం చెరువును ఇటీవలిభాగా మత్స్యపారిశ్రామికులకు యివ్వలేదు. ఇటీవల పైన అన్యాయం అన్నిజిల్లాలోను జరుగుతూంది. అందువలె మత్స్య పారిశ్రామిక సంఘాలకు రు 2 వేలకు యిస్తానన్నచెరువును, బల్స్యపారిశ్రామికసంఘానికి రు 1500 వరకు వాద్దానాలుచేయించే అవకాశంవుంది.

తమిళనాడు హోటల్ పనివారల సభ

మద్రాసు, ఫిబ్రవరి 16

తమిళనాడు హోటల్ పనివారల ప్రథమ రహస్య సభ ఈనెల 9 వ తేదీన పరకువాహనంలో జరిగింది. శ్రీ ఎస్. కృష్ణమూర్తి బి. ఎ. బి. ఎల్. అధ్యక్షతవహించాను. మద్రాసు కేటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ బిల్లును రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పర్తింప జేయాలని ఆధ్యర్థించాను. పనివాళ్ళకి హాజరుపట్టీ వేయాలనీ, వేతనాల బోర్డును నియమించాలనీ ఇతర కోర్కెలను తీర్మానించారు. తమిళభూమి ప్రభుత్వ భూమిగాను బోధనాభ్యాసగాను ప్రవేశపెడుతున్నందుకు హర్షం వ్యక్తంచేశారు. హోటళ్ళలో కడుపులను రద్దుచేయరాదని కోరారు.

గుంటూరు జిల్లాలో పార్టీ నిధివసూళ్ల కార్యక్రమం

తెనాలి, రేపల్లెతాలూకాలనుండి ఉత్సాహకరమైన వార్తలు

గుంటూరు, ఫిబ్రవరి 17

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ పలుపు చంపుకొని గుంటూరుజిల్లాలో పార్టీ నిధికి ప్రజలు విరివిగా విరాళాలు ఇస్తున్నారు.

పల్నాడు తాలూకాలో తాలూకా కమిటీ అనుకొన్నదానికంటె మిన్నగా నిధివసూళ్లు అవుతున్నాయి.

రామాపురంలో వాద్దానం రు670లు. (వసూలు రు 340); కాట్రపాడు రు 340 లు; రావిపాడు రు 180 లు (ర 10 లు); మాదినపాడు రు 116 లు (ర 29 లు); వడికూడి రు 1000 లు (ర 600 లు).

తెనాలి తాలూకాలో

తెనాలి తాలూకాలో పార్టీనిధి వసూళ్ళ సందర్భంగా జనవరి మొదటి వారంలో పార్టీసభ్యుల, సానుభూతిపరుల సమావేశాలు 7 జరిగాయి. అక్కడికక్కడే సమావేశాలలోనే 3600 రూపాయలు వచ్చాయి.

తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ అధ్యక్షతన జనవరి 30 వ 2000 మందితో బహిరంగసభ జరిపాము. శ్రీ మోటూరి హనుమంతరావు గారు ఉపన్యసించారు. తాలూకా కమిటీ సభ్యులు శ్రీ ఘంటసాల ఉమామహేశ్వరరావు గారు ఉపన్యసించారు. తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ అధ్యక్షతన జనవరి 30 వ 2000 మందితో బహిరంగసభ జరిపాము. శ్రీ మోటూరి హనుమంతరావు గారు ఉపన్యసించారు. తాలూకా కమిటీ సభ్యులు శ్రీ ఘంటసాల ఉమామహేశ్వర

జామీనుపై ముంద్రానువిడుదల చేయటానికి మేజస్ట్రేట్ నిరాకరణ

మోసాలు చేశాడనీ, ఫోర్జరీ పత్రాలుసృష్టించాడనీఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

స్పెషల్ బ్రాంచి పోలీసులు శ్రీ ముంద్రాను అరెస్టు చేసి ఫిబ్రవరి 13న మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా, ఆయనకు బెయిల్ ఇవ్వటానికి మేజిస్ట్రేట్ శ్రీ హరిప్రసాద్ నిరాకరించాము. ఏలను మోసంచేశాడనీ, ఫోర్జరీ పత్రాలు సృష్టించాడనీ శ్రీ ముంద్రాపై అభియోగాలు మోపాము.

భారతీయ శిక్షా స్మృతిలోని 120, 420, 465, 167, 471 నిబంధనలక్రింద శ్రీ ముంద్రాను పోలీసులు అరెస్టు చేశారు. బోగస్‌లుచేసి, పోగొట్టేపత్రాలు సృష్టించి, ఇతరులను మోసగించాడని ఆయనపై నేరం ఆరోపిస్తున్నారు. చాందీనగర్ క్రుగ్లాల్ కంపెనీకి దెందా తాము ఇవ్వవలసిన రూ. 1½ లక్షల రూపాయిల కిలుకుబడిని ముంద్రా అమ్మటంలో ముంద్రా ఇతరులను మోసగించాడని చెబుతోంది.

కలకత్తా కాన్పూలలోని ముంద్రా ఇళ్ళపైన, కలకత్తాలోని అయన ఆఫీసు పైనపోలీసులుదాడిచేసిసంబంధంలో, అనేక ముఖ్యమైన పత్రాలు పట్టుబడినవనీ, వాటిని ఆధారంచేసుకొని ఈవేళ ముంద్రాను అరెస్టు చేశామనీ తెలుస్తోంది.

లోక్‌సభలో పంత్ ప్రకటన

ముంద్రాను స్పెషల్ బ్రాంచి పోలీసులు అరెస్టు చేశారనీ, అయనపైన, మరి కొందరి పైన కేసులు పెట్టబడుతున్నాయనీ కేంద్ర హోమ్‌మంత్రి ఈవేళ లోక్ సభలో మోహన్ స్వరూప్ వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పడించారు.

ఢిల్లీ సెంట్రల్ జైలులో ముంద్రాను పది రోజులపాటు నిర్బంధించాలని మేజస్ట్రేట్ ఆదేశించారు.

అరెస్టు సమయంలో ముంద్రావద్ద నుండి 9 వేల రూపాయల కరెన్సీని, ముఖ్యమైన అనేకపత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ మాజేజింగ్ డైరెక్టరు శ్రీ క్రిట్టీ 1957 డిసెంబరు 21 వ తేదీన కేంద్ర హోమ్ శాఖకు అందజేసిన దరఖాస్తుపై ఈ దర్యాప్తు జరుపుతున్నారు.

కాన్పూరు కాటన్ మిల్లువద్దనుంచి 20 లక్షల రూపాయలు విలువజేసే వస్త్రాలను ముంద్రాతరఫు మనిషి ఖరీదు చేశాడనీ, అందుకుగాను సగం మొత్తం డబ్బు రూపంలో చెల్లించి మిగతాసగం ముత్తానిక రిచ్చర్డ్‌సన్ క్రుడ్డాస్ కంపెనీ షేర్లను తాకట్టు పెట్టాడనీ, ఆషేర్లన్నీ మోసపుషేర్లనీ ముంద్రాపై బోసుబాబోపిన అభియోగంలో తెలిపారు.

ముంద్రాపై కేసుల పుట్టి

కలకత్తా, ఫిబ్రవరి 18

ముంద్రాసోదరు, లంగానికి చెందిన హిమాలయా భూముల అభివృద్ధికంపెనీ తాలూకు మరి ఇద్దరు డైరెక్టర్లు, ఎం. ఎన్. తపూరియా, ఎస్. ఎన్. రస్తోగిలపైనాకూడా కంపెనీల చట్టంక్రింద పబ్లిక్‌ప్రాసిక్యూటర్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్లు ఎదుట కేసులుపెట్టారు. ఆ కంపెనీ డైరక్టరుగా కేసుపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కంపెనీల చట్టంక్రింద అర్జీపైనే ఈ కేసుపెట్టారు.

1956లో కంపెనీ జనరల్ బాడీ సమావేశాన్ని బహిష్కరించినందుకు, ఎటూ ఖర్చుల పట్టీనమోదుగాని, బాధ్యతల పట్టీనమోదుగాని తయారుచేయలేదనీ ఆ మొగ్గరిమీదా కేసుపెట్టారు.

ముంద్రా తరఫున ఆయన న్యాయవాది, తక్కిన ఇద్దరూవ్యవహారంగానూ కోర్టులో హాజరయారు. ఒక్కరూ తాము నిర్దోషులమని చెప్పుకున్నారు.

అందరి వాదనలూ విన్న తరువాతే మేజిస్ట్రేటు తీర్పును ఈనెల 24 వ తేదీకి వాయిదావేశారు.

ఒకరిపై ఇంకా మరి రెండు కేసులు

కలకత్తా మేజిస్ట్రేటు కోర్టులోనే ముంద్రా మోసాల్ని కంపెనీ డైరక్టర్లలో కొందరిమీదా మరి రెండు కేసులు నడుస్తున్నాయి. ఈ రెండు కేసులు కూడా ఈవేళ విచారణకు వచ్చాయి. ముంద్రాను స్వయంగా హాజరుపరచాలని మేజిస్ట్రేటులు లాయరు ఉద్దేశపూర్వకంగా జాప్యంచేశారు. అందువల్ల అతను ఫిబ్రవరి 13న అరెస్టయి ఈనాటికి కూడా పరిచేయడం సాధ్యపడలేదు. అతన్ని హాజరు పరిచేందుకు అవసరమయిన ఉత్తరువులు జారీచేస్తూ మేజిస్ట్రేటు రేపటికి విచారణను వాయిదావేశారు.

ముంద్రావేసిన తాళం పగలగొట్టటానికి ఉత్తర్వు

కాన్పూరు, ఫిబ్రవరి 18

కాన్పూరులో ముంద్రాకు చెందిన బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ ఆక్రమణలోని అతిథి భవనానికి ముంద్రా తాళం వేసుకొనిపోయాడు. ఆతాళం పగులగొట్టడానికి తనకు అనుమతి ఇవ్వవలసిందిగా ఆ కార్పొరేషన్ రిసీవర్ హోచ్. సి. కన్నా పెట్టుకున్న ఆర్జీని కాన్పూరు ఫస్టు సివిల్ జడ్జి ఎ. పి. శ్రీ వాస్తవ ఈవేళ ఆమోదించారు.

తన సమక్షంలో గాని లేదా, కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరయిన క్రిట్టీ సమక్షంలోగాని మరొక డైరెక్టరు సమక్షంలోగాని, ఆతాళం పగులగొట్టాలనీ, ఒక పోలీసు అధికారి కూడా దగ్గరుండడం పంచిదనీ, ఆ భవనంలోని సామానులు, తదితర వస్తువులన్నిటి జాబితాను సాంకేతికంగా తయారుచేయాలనీ జడ్జి ఆదేశించారు.

చాగ్లా నివేదికపై లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

లోక్‌సభలో ఈవేళ ప్రశ్నోత్తరాల సమయంలో రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి చాగ్లా కమిషన్ నివేదికపై వేసిన కొన్ని ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ సమాధానం ఇచ్చారు.

హోంశాఖ: ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎమ్. పటేల్‌పైన చర్య లేమైనా తీసుకొన్నారా?

నెహ్రూ: ఇంతవరకూ ఎవరిపైనా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. చర్యలు తీసుకొనే విషయం ఆలోచనలో వున్నది.

శ్రీ టి. సి. ఎస్. మోహన్ (ప్రభుత్వోద్యోగుల అసోసియేషన్ జనరల్ శ్రీ వెంకట్ అప్పారావ్ భావలే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చాగ్లా కమిషన్ ముందు వాదించారా? వేర వరకు తోచిన దానిపై ఆధారపడి వాదించారా?

నెహ్రూ: వాస్తవిక విషయాలను వెలికితీయటంలో చాగ్లా కమిషన్‌కు తోడ్పడడమని చెప్పాం. అంతకు మించి ప్రభుత్వం ఆయనకు ఎట్టి అవకాశాలు ఇవ్వలేదు. ఆయనకు తోచిన విధంగా వ్యవహరించారు.

హైదరాబాద్ సింగ్: హరిదాస్ ముంద్రాపైన చర్యలేమైనా తీసుకొన్నారా? ఆయనను అరెస్టు చేశారా?

స్పీకర్: ప్రభుత్వోద్యోగులలో ఆయన ఒకరు కారు కదండీ!

ఇమాం: ప్రభుత్వోద్యోగులపై ప్రభుత్వానికుంటి ప్రభుత్వం ఇంకా పర్యవేక్షణ జరుపవలసిఉన్నదా?

నెహ్రూ: కాన్పూర్ కమిషన్ నివేదికపై ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి. ఆ నివేదికపై ఎవరిపైనా చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వంలో తీర్మానం చేశారు.

పార్లమెంటు రంగం నుంచి టి. టి. కె. నిష్క్రమణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

"పబ్లిక్ రంగం సంబంధించినంతవరకూ నేను పార్లమెంటుని సంగంలో పని చేశాను. ఇప్పుడీ రంగం నుంచి నిష్క్రమించదలుచుకున్నాను" అని శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈవేళ లోక్‌సభలో చేసిన వీడ్కోలు ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ కృష్ణమాచారి చేసిన ప్రకటనను వ్రాసుకొచ్చి చదివాను. అది చదవటానికి అరగంట పట్టింది.

కృష్ణమాచారికి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ అభినందన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ఆర్థికమంత్రిగా శ్రీకృష్ణమాచారి దేశానికి చేసిన సేవకు ప్రశంసిస్తూ ఆయన పదవిని విరమింపవలసివచ్చినందుకు విచారిస్తూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సోమవారం రెండుగంటలసేపు జరిపిన సమావేశం జరిపారు. చాగ్లా నివేదికపై నిన్న ప్రారంభమైన చర్చను రేపటికి వాయిదావేశారు.

రాజ్యసభలో శుక్రవారంనాడు చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

చాగ్లానివేదికపై రాజ్యసభలో చర్చ శుక్రవారంనాడు ఏడు గంటలపాటు జరుగుతుందని అధ్యక్షులు రాధాకృష్ణన్ ఈవేళ ప్రకటించారు.

సూడాన్

(1 వ పేజీ తరువాయి)

పరిష్కరించుకోవలసి ఉన్నది.

చిరకాలంగా ఉన్న రెండు దేశాల మైత్రిని మరింత పటిష్టపరచుకోవడం ఈవిజిట్ ద్వారా సూడాన్ దేశాలు రెండింటికి సాధ్యమగుగాక.

22 ఏ ఉష్ట్రాంశాల రేఖకు ఉత్తరాన ఉన్న ప్రపంచంపై సామ్రాజ్యవాదుల ఆధిపత్యాలను ఈవిజిట్ ద్వారా అంతమొందించిన 1899 లోనే ఏర్పడిన ఐక్యసంఘం ఇప్పుడిటు ఇంకా అనేకులలోనే ఉన్నదనీ, ఇది సూడాన్ అభిప్రాయాలకు వేలుపుననీ, ఈవిజిట్ ప్రతినిధి అబ్దుల్ మాజిద్, సూడాన్ లేబర్ ఫెడరేషన్‌ను వినిపించిన తెలుపుతూ పత్రికా విలేఖరులకు వివరించారు.

ఆ ప్రదేశంలో పరిపాలనా నిర్వహణ ఈవిజిట్ దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖకింద నే ఉందనీ, ఈవిజిట్ చేసిన ప్రతినిధి బృందం సూడాన్ పరిశోధనకు అనుమతినిచ్చిన ఆ శాఖే అని ఆయన తెలిపారు.

ఆ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ మొన్నీ మధ్యనే గనిని ఈవిజిట్ దేశీయ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఈవిజిట్ చానే నిర్వహిస్తున్నారనీ, ఇది 1899 ఒప్పందాన్ని అనుసరించి సూడాన్ ప్రభుత్వ ఆమోదంతోనే జరుగుతున్నదనీ అతను ఉదాహరణ చూపారు.

1899 ఒప్పందం ప్రకారం ఆ ప్రదేశం పై సార్వభౌమాధికారం ఈవిజిట్‌దే అనీ, ఆ కారణం చేతనే ఈవిజిట్ ఇప్పుడక్కడ జనవాస్య సేకరణను జరిపిస్తున్నదనీ సూడాన్ వివరించారు.

సూడాన్‌పై ఈజిప్ట్ ఆరోపణ

కైరో, ఫిబ్రవరి 18

ఈవిజిట్ సార్వభౌమాధికారంక్రింద ఉన్న ప్రదేశంలోకి సూడాన్ నిన్న తన సేనలను పంపించినీ, ఇది ఈవిజిట్ సార్వభౌమాధికారాలకు భంగకరమనీ ఈవేళ ఉదయం కైరోలో అధికార ప్రకటన వెలువడింది.

22వ అక్షాంశ రేఖ దిగువకు సూడాన్ తన సేనలను ఉపసంహరించుకోవాలని ఈ ప్రకటనలో డిమాండు చేశారు.

ఈవిజిట్ ప్రభుత్వ ప్రకటనను గురించి చర్చించేందుకు సూడాన్ మంత్రిమండలం ఈవేళ ఉదయం సమావేశమయిందని సూడాన్ రాజధాని ఖార్టూమ్ వార్తలు.

కైరోలో సూడాన్ విదేశాంగమంత్రి

సూడాన్ విదేశాంగమంత్రి ఈవేళే కైరోకు వచ్చారు. సరిహద్దు సమస్య అను గురించి అన్యవధన సంప్రతింపులు జరిపేందుకు ఈమన వచ్చారు.

బ్రిటన్‌తో సూడాన్ సమాలోచన

లండన్, ఫిబ్రవరి 18

సరిహద్దుల విషయమై ఈవిజిట్‌తో ఇప్పుడు వచ్చిన తగాదాను గురించి సూడాన్ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతున్నదనీ, వీటి వివరాలను వెల్లడి చేయడానికి వీలులేదనీ బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు.

1899 డిసెంబరు మొదలుకొని 1956 జనవరిదాకు సూడాన్ బ్రిటన్ ఈజిప్టుల సంయుక్త పాలనకింద ఉండేది.

1956 జనవరిలో సూడాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించినప్పుడు దాని సరిహద్దులను ఖచ్చితంగా పేర్కొనడం జరిగిందా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు అధను జవాబు చెప్ప నిరాకరించాడు.

బ్రిటిష్ పత్రికల ప్రచారం

ఉత్తర సూడాన్‌లోని వివాదగ్రస్తయిన ప్రాంతంలోకి అటునుంచి ఈవిజిట్ సేనలూ, ఇటునుంచి సూడాన్ సేనలుకూడా ప్రవేశించాయని బ్రిటిష్ పత్రికలు ప్రకటించాయి.

సూడాన్‌కి ఈజిప్ట్ డిమాండు

కైరో, ఫిబ్రవరి 18

ఉత్తర సూడాన్‌లో హఠాత్పరిణామాలు సంభవించిన ఎర్ర సముద్రతీరాన్ని ఈవేళ ఉదయం 6 గంటలలోగా తనకు అప్పగించవలసిందిగా సూడాన్ ప్రభుత్వాన్ని ఈవిజిట్ ప్రభుత్వం డిమాండు చేసింది.

ఈవిజిట్ ప్రభుత్వం సూడాన్ ప్రభుత్వానికి ఒక లేఖ పంపింది. ఆ ప్రాంతంలో ఆ తేదీని విశ్వ అరబ్బు రిపబ్లిక్ ఏర్పడినప్పుడు జనవాస్య సేకరణ జరిపేందుకు ఎన్నికల కమిటీ బయలుదేరిందని ఇక్కడ అధికార ప్రకటన జరిగింది. ఆ ప్రాంతానికి సరిహద్దు పోలీసు దళాన్నొక దానిని కూడా పంపామని అధికారులు ప్రకటించారు. అయితే వైనిశ్చితాలు కూడా వెళ్లాయన్నమాట నిజంకాదన్నారు.

ఐసెన్‌హోవర్ జవాబు బ్రిటన్, ఫ్రాన్సుల ఆమోదం

లండన్, ఫిబ్రవరి 17

బుల్గానిన్‌కి ఐసెన్‌హోవర్ పంపిన జాబు "ఒక అమూల్యమైన ప్రకటన" అని బ్రిటిష్ విదేశాంగశాఖ నేడు వ్యాఖ్యానించింది.

"పోలియట్ నాయకులు వాస్తవ స్థితులనూ, నిరంతరోపణలను పట్టించుకొన్నట్టే పశ్చిమదేశాలతోనేలసి ముఖ్యసమస్యల పరిష్కారాన్ని సాధించేందుకు చూడాలని" ఆ లేఖలో ఊహ్యపోహంతో మేము ముఖ్యంగా ఏకీభవిస్తున్నాము"ని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.

"ఆచ్చే అంతర్జాతీయ సమస్యలను మాట్లాడడానికి ప్రయత్నంచేసేందుకు తగిన వాతావరణం ఏర్పడేందుకు మనమంతా కృషిచేయాలి" అని ఐసెన్‌హోవర్ చేసిన మరొక ప్రకటనపై ప్రభుత్వం చాలా బలమయిన అభిప్రాయంతో ఉన్నదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి వివరించారు.

"నిర్దిష్టంగా చెప్పాలంటే రాజకీయ వాతావరణం" అనే మాటలు ఐసెన్‌హోవర్ ఉపయోగించిన ప్రత్యేక పదబంధాలని ఆయన ప్రకటించారు.

ఆదోనిలో ఫుట్‌బాల్ ఆటల పోటీలు

ఆదోని, ఫిబ్రవరి 18

ఆదోని మునిసిపల్ గ్రౌండ్స్‌లో ఈ నెల 16వ తేదీ నుంచి ఫుట్‌బాల్ పోటీలు జరుగుతున్నాయి. ఉంగుళూరు జట్టు గుంతకల్లు జట్టుపై గెలుపొందింది. 40 నిమిషాలలో 5 గోల్స్ చేసారు. గెలుపొందిన జట్టుకు ఇన్వెస్టర్ ట్రోఫీ బహూకరించడం జరిగింది.

చిన్న మొత్తాల పొదుపు పేర బలవంతపు వసూళ్ళు

ఆంధ్రశాసనసభలో అన్ని పక్షాల సభ్యుల తీవ్రవిమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాదు, ఫిబ్రవరి 18

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం నిర్బంధ పొదుపు ఉద్యమంగా మారిందని నేడు ఆంధ్రశాసనసభలో అన్ని పక్షాలకు చెందిన సభ్యులూ తీవ్రంగా విమర్శించారు. గ్రామాధికారులు భూమిశిస్తుతోపాటే చిన్న మొత్తాల పొదుపుకోసం కూడా రైతుల వద్దనుంచి నిర్బంధంగా వసూళ్లు చేస్తున్నారన్నారు.

దీనిపై వచ్చిన ప్రశ్నలకు ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారు సమాధానం యిస్తూ భూమ్యాదాయంలో కొంత శాతం చిన్న మొత్తాల పొదుపుకోసం వసూలుచేసే తీరాలని ప్రభుత్వం సభ్యులకు పంపలేదన్నారు.

ఇలాంటి సభ్యులెవ్వరు ప్రభుత్వం పంపిందని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పాటి బాపయ్యగారు గట్టిగా చెప్పారు.

గోపాలరెడ్డి: లేదు మేం సభ్యులెవ్వరినీ పంపలేదు. ప్రజలే ఉత్సాహంతో ముందుకువచ్చి చిన్న మొత్తాల పొదుపు కోసం డబ్బు ఇస్తున్నారు.

కె. ఎల్. నరసింహారావు: నా నియోజక వర్గంలో గ్రామాధికారులకు ఇలాంటి సభ్యులెవ్వరినీ పంపించినట్లు నేను రుజువు చేయగలను.

గోపాలరెడ్డి: అయితే గౌరవ సభ్యుడు ఆ సభ్యులెవ్వరో సంగతి ఇంత వరకూ ప్రభుత్వం దృష్టికి కొనిరాలేదు. దీన్నిబట్టి మేం సభ్యులెవ్వరినీ పంపలేదని రుజువవుతోంది.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు: వెంకటాపురం గ్రామంలో గ్రామాధికారులు ప్రజలనుంచి బలవంతంగా వసూళ్లు సాగిస్తున్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా? చేతులూ కొరడాలు పట్టుకొని గ్రామాధికారులు వసూళ్ళకు బయలుదేరినసంగతికూడా తెలుసునా?

శ్రీ గోపాలరెడ్డి: ప్రత్యేక ఉదంతాలను ప్రభుత్వ దృష్టికి కొనిపస్తే వాటినిగురించి ఆలోచించడానికి మేం సిద్ధంగా వున్నాం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: చిన్న మొత్తాల పొదుపు వసూళ్ళను నిర్బంధంగాసాగించాడాని ప్రభుత్వం గ్రామాధికారులకు ఉత్తర్వులు జారీ చేస్తుందా?

జవాబు: అలాంటి ఉత్తర్వుల అవసరం ఏమీలేదు.

శ్రీ గున్నయ్య (కాం): బలవంతంగా వసూలు చేస్తున్నారన్న విషయాన్ని కాదని లాభంలేదు. కనీసం ఆ బలవంతపు వసూళ్ళను భూస్వాములకరకే పరిమితం చేస్తారా?

ఈ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇవ్వలేదు.

ఈజిప్ట్‌లో కమ్యూనిస్టులని చెప్పి శిక్షలు

కైరో, ఫిబ్రవరి 18

ఈవిజిట్‌లో ఆరుగురువిద్యార్థులకూ, నాల్గుకూలీలకూ వీరికాని సంబంధంలేని మూడేళ్ళ వరకు ఈవిజిట్ సుప్రీంకోర్టు శిక్షలు విధించింది. కమ్యూనిస్టుపార్టీ సభ్యులని వీరిపై కేసు పెట్టారు. ఈవిజిట్‌లో కమ్యూనిస్టుపార్టీనే నిషేధం ఉంది.

తప్పిపోయినాడు

నాకున్నదొకడైన నగిరెడ్డి లక్ష్మయ్య అను మేనుగలవాడు తెప్పిపోయినాడు 55 సం. కొండెము ఎస్తుగాఉంటాడు నలుపు, రంగుమెరిసినది, ఏ పూట అని అడిగితే చెప్పగలడు. పంచ, కండువా కట్టుకొని ఉంటాడు. బాడ తెల్సినవాని అప్పజెప్పినవాని తగిన బహుమతి యివ్వగలము.

నగిరెడ్డి బాలినాయుడు,
పల్లెవ్వూండ్లు, కోయ్యూరు పోస్టు.
నూజివీడు తాలూకా

ఇక్కడ ఈనెల 9వ తేదీనుండి ఫుట్ బాల్ పోటీలు జరుగుతున్నాయి. ఇవి మార్చి 3వ తేదీతో ముగుస్తాయి.

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
[స్థాపితం: 1908]
మా విజయవాడ బ్రాంచి
గవర్నరుపేట, బిసెంట్ రోడ్డునందు
ఈనెల 21 వ తేదీ బుధవారంనాడు
తెరువబడునని ప్రకటింప సంతసించుచున్నాము.
ఎస్. ఎం. బోర్డే,
జనరల్ మేనేజరు.

మా బిడ్డకు అందమైన దుస్తులే తొడగవచ్చును!
అందమైన రీతిలోనూ, ఆద్యుతమైన రంగుది, ఇవి తక్కువ ధరగల నూలు బట్టలలో దొరకుతాయంటే మీరెంతకీ నమ్మరండి! మీరు చెప్పిన ప్రతిది బట్టదా కొన్నవుడు. పరిగ్గా మీకు ఇమిడేటట్టే దొరకుతాయి. ఇవి మన్నికైనవి. వీటి కడిగే ఖర్చు చాలా తక్కువ. దక్కటి మెత్తని పట్టువంటి నేత రంది, మీకు రవిశెంకర్, లంగాకు మరియు మీ ఎర్రటి రరిందరుగానికి కావలసిన బట్టలన్నీ కూడా దొరుకుతాయి.
Resist Print
నాణ్యమైన చీరలకు, పంచెలకు మరియు ప్రింట్లు.
జహంగీర్ వకీల్ మిల్లు కంపెనీ లిమిటెడ్
అహమ్మదాబాద్.
ఎవరాలు: ఈ దిగువవారిని అహ్మదాబాద్ మన్సెట్ మార్కెట్‌పక్క చూడండి: 1. చుహన్ చందన్‌మల్ 2. దిలీప్ జమీర్ రమణీలాల్ 3. మిథిమల్ ఆశోక్ కుమార్ 4. కేశవలాల్ జెఠాలాల్ 5. కాంతిలాల్ చాల్‌భాయి



సంపాదకవర్గం: మదుకూరి నంద్రశేఖరరావు (అధ్యక్షుడు); కాటంరెడ్డి నాగిరెడ్డి, ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్: విశాలాంధ్ర విస్తారమిల్ తరపున కాట్రగడ్డ రంగారావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-2.